ప్రజాశక్తి
బుధవారం 26 నవంబరు 2025
5

శ్రీకాకుళం

రేపు శాసనసభ అంచనాల కమిటీ రాక

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

శాసనసభ అంచనాల కమిటీ ఈనెల 27వ తేదీన జిల్లాకు రానున్నట్లు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆరోజు మధ్యాహ్నం మూడు గంటలకు రోడ్డు మార్గాన విజయనగరం నుంచి శ్రీకూర్మం చేరుకుంటారని, శ్రీకాకుళంలోని ప్రభుత్వ అతిథిగృహంలో రాత్రి బస చేస్తారని పేర్కొన్నారు. 28వ తేదీ ఉదయం 8 గంటలకు అరసవల్లి ఆలయాన్ని సందర్శిస్తారని తెలిపారు. ఉదయం 10.30 గంటలకు కలెక్టరేట్‌లో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాకు సంబంధించిన జిల్లా అధికారులతో 2019-20, 2020-21, 2021-22 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి అంచనాలను సమీక్షిస్తారని తెలిపారు. అనంతరం రాత్రి 7.55 గంటలకు విజయవాడ బయలుదేరుతారని పేర్కొన్నారు.

థర్మల్ పోరు ఉద్రిక్తం

- వెన్నెలవలసలో నిరసన ర్యాలీ
- అనుమతి లేదంటూ అడ్డుకున్న పోలీసులు
- ఆందోళన ఉద్రిక్తంగా మారడంతో వెనక్కి తగ్గిన ఖాకీలు
- వామపక్ష, ప్రజాసంఘాల నాయకుల గృహ నిర్బంధం

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి, సరుబుజ్జిలి, కొత్తూరు

విల్లంబులతో ర్యాలీ నిర్వహిస్తున్న గిరిజనులు

ర్యాలీని అడ్డుకుంటున్న పోలీసులు

వందలాది మంది పోలీసులు... శ్రీకాకుళం జిల్లాతో పాటు పార్వతీపురం మన్యం జిల్లా నుంచీ రప్పించారు. గ్రామాల్లో భారీగా వారిని మోహరించారు. అన్ని కూడళ్లనూ దిగ్బంధించారు. నిరసన ర్యాలీకి అనుమతి నిరాకరించిన నేపథ్యంలో దాన్ని జరగనీయకుండా చూసేందుకు పోలీసులు నానా ప్రయత్నం చేశారు. థర్మల్ పవర్ ప్లాంట్ వద్దంటూ శాంతియుతంగా ర్యాలీ చేపట్టేందుకు అనుమతి ఇవ్వకపోవడంపై తీవ్ర ఆగ్రహంతో ఉన్న గిరిజనులు ర్యాలీ చేసి తీరాలని నిర్ణయించారు. అరెస్టులు చేసి కేసులు పెడతామని భయపెట్టినా, వారు వెనక్కి తగ్గలేదు. పోలీసుల కళ్లు గప్పి వేర్వేరు మార్గాల్లో ఆందోళనకారులు నిరసన ర్యాలీ వేదిక ప్రాంతమైన సరుబుజ్జిలి మండలం వెన్నెలవలసకు చేరుకున్నారు. ప్రభుత్వ నిర్బంధాన్ని, పోలీసుల జులుంను నిరసిస్తూ నల్ల బ్యానర్ పట్టుకుని ర్యాలీగా బయలుదేరేందుకు సిద్ధమయ్యారు. పోలీసులు ర్యాలీని అడ్డుకున్న సమయంలో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. పోరాట కమిటీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ తాము వెన్నెలవలస కూడలి వరకు ర్యాలీ చేస్తామని పట్టుబట్టారు. ఆందోళనల తీవ్రత అంతకంతకూ పెరుగుతుండడంతో చేసేది లేక పోలీసులు ర్యాలీకి అనుమతించారు. విల్లంబులు ఎక్కుపెట్టి థర్మల్ పవర్‌ప్లాంట్‌తో ఆదివాసీల పొట్ట కొట్టొద్దని, పవర్ ప్లాంట్ ప్రతిపాదనను విరమించుకోవాలంటూ పెద్దపెట్టున నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. వెన్నెలవలస కూడలి వద్ద అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు.

రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధాలతో థర్మల్ పవర్ ప్లాంట్ ఉద్యమాలను ఆపలేదని సిపిఎం జిల్లా కార్యదర్శి డి గోవిందరావు, ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాబ యోగి, న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి వంకల మాధవరావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వ, పోలీసుల నిర్బంధాన్ని వ్యతిరేకిస్తూ నవంబర్ 29 నుంచి డిసెంబర్ 4వ తేదీ వరకు అన్ని గ్రామాల్లో ప్రతిపాదిత ఇండోసోల్ పవర్‌ప్లాంట్ ప్రతులను దగ్ధం చేయాలని పిలుపునిచ్చారు. నిరసన ర్యాలీ అనంతరం నిర్వహించిన సభలో వారు మాట్లాడారు. జిల్లాలో ఒక వైపు అణు విద్యుత్ ప్లాంట్, మరోవైపు థర్మల్ ప్లాంట్, మందస ప్రాంతంలో కార్గో ఎయిర్‌పోర్టు పేరుతో జిల్లాని ఎందుకు విధ్వంసం చేయడానికి పూనుకుంటున్నారని కేంద్ర, రాష్ట్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, అచ్చెన్నాయుడు, స్థానిక ఎమ్మెల్యే కూన రవికుమార్‌ను ప్రశ్నించారు.

థర్మల్ పవర్ ప్లాంట్ పేరుతో వెన్నెలవలస రిజర్వాయర్ నుంచి బొమ్మిక రిజర్వాయర్ వరకు ఉన్న ఐదు వేల ఎకరాల ప్రజల భూమిని ఇండోసోల్ కంపెనీకి ఇండోసోల్ కంపెనీకి కట్టబెట్టడమే అభివృద్ధా అని ప్రశ్నించారు. థర్మల్ పవర్ ప్లాంట్ పెడితే ఉద్యోగాలు రావని, బూడిద మాత్రమే వస్తుందని తద్వారా ప్రజలకి భయంకరమైన రోగాలు వస్తాయన్నారు. థర్మల్ పవర్ ప్లాంట్‌తో పర్యావరణానికి తీవ్ర ముప్పు వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆమదాలవలస షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తే పది వేల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలు వస్తాయని, దాన్ని ఎందుకు తెరిపించడం లేదని ప్రశ్నించారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయని వారు... ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు చేయలేని వారు, కనీసం కోడి రామ్మూర్తి స్టేడియం ప్రహరీని నిర్మించుకోలేని వారు అభివృద్ధి కోసం మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. గతంలో కాకరాపల్లిలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారని ప్రశ్నించారు. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి చివరి ఆయకట్టు వరకు భూములకు సాగునీరు అందిస్తే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో థర్మల్ వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్షులు బి.సురేష్ దొర, కార్యదర్శి ఎస్.సింహాచలం, కోశాధికారి ఎ.రవికాంత్, నాయకులు సవర సింహాచలం, బొడ్ల సురేష్, పోలాకి ప్రసాద్, వెలమల రమణ, కంట అప్పలనాయుడు, కల్లేపల్లి రమణ, కల్లేపల్లి సూర్యనారాయణ, అదపాక రామస్వామి, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వామపక్ష, ప్రజాసంఘాల నాయకుల గృహ నిర్బంధం

థర్మల్ పవర్ ప్లాంట్ వ్యతిరేక నిరసన ర్యాలీకి హాజరవుతారన్న సమాచారంతో వామపక్ష, ప్రజా, కార్మిక సంఘాల నాయకులను పోలీసులు గృహ నిర్బంధం చేశారు. ఎపి గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి నిమ్మక అప్పన్నను కొత్తూరులో, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగరాపు సింహాచలం, జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వరమ్మ కొత్తూరు మండలం మెట్టూరులోని వారి ఇళ్ల వద్ద నిర్బంధించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణను పలాసలో గృహ నిర్బంధం చేశారు.

మందకొడిగా ధాన్యం సేకరణ

- పనితీరు మెరుగుపడకపోతే కొనుగోలు కేంద్రం రద్దు
- జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్

మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ మందకొడిగా సాగుతోందని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ అసంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా, మండలస్థాయి అధికారులతో మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్షించారు. జలుమూరులో కనీసం ఒక్క ట్రక్ షీట్, ఎఫ్‌టిఒ (ఫండ్ ట్రాన్స్‌ఫర్ ఆర్డర్) కూడా జనరేట్ కాకపోవడంపై ఆరా తీశారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పరిధిలో ధాన్యం సేకరణ డల్‌గా ఉందని, తక్షణమే పనితీరు మెరుగుపరుచుకోవాలని సూచించారు. రెండు రోజుల తర్వాత కూడా పనితీరు మెరుగుపడకపోతే, ఆ కొనుగోలు కేంద్రాలన్ని రద్దు చేయడానికి వెనుకాడబోమని హెచ్చరించారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా, పారదర్శకంగా, వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

పలు ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల అమల్లో ప్రజా సానుకూల దృక్పథం విషయంలో ర్యాంకులు మెరుగు పరచుకోవాలని అధికారులకు సూచించారు. 'అన్న క్యాంటీన్'ల పనితీరులో ప్రస్తుతం 18వ ర్యాంకులో ఉన్నామని, దీన్ని మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. భోజనాల నాణ్యత, పరిసరాల పరిశుభ్రత, ప్లేట్‌ల పరిశుభ్రత ప్రమాణాలు, సమయపాలన విషయంలో నిరంతరం పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. ఆర్‌టిసి విభాగం 8వ ర్యాంకు నుంచి ప్రథమ స్థానానికి చేరుకునేలా కృషి చేయాలన్నారు.

పిఎం సూర్యఘర్ యోజన అమల్లో రాష్ట్రంలో జిల్లా ఐదో స్థానంలో ఉన్నా, సరుబుజ్జిలి వంటి ప్రాంతాలు వెనుకబడి ఉండడంపై ప్రత్యేక దృష్టిసారించాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వస్తున్న ఫిర్యాదులను అధికారులు నాణ్యతతో పరిష్కరించాలని సూచించారు. ఈ విషయంలో ఏ విధమైన పొరపాట్లను సహించేది లేదన్నారు. పంచాయతీరాజ్, డిఆర్‌డిఎ, డ్వామా, డిఇఒ తదితర శాఖల్లో ఫిర్యాదుల పరిష్కారంలో నాణ్యత లేదని, ఎండార్స్‌మెంట్ అప్‌లోడ్ చేయడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్లక్ష్యం వహించిన అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. జిల్లాలో పారిశుధ్యం విషయంలో అధికారులు మరింత చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. సమావేశంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

తుపానుపై అప్రమత్తంగా ఉండాలి

- పంటలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి
- రైతులకు ఉచితంగా టార్పాలిన్లు
- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి - కోటబొమ్మాళి

దక్షిణ అండమాన్ సముద్రంలో కొనసాగుతున్న తీవ్ర అల్పపీడనం పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ తీవ్ర వాయుగుండంగా మారునుందని వాతావరణ శాఖ నిపుణుల హెచ్చరికల నేపథ్యంలో అధికారులు, రైతులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ముందస్తు జాగ్రత చర్యలతో తక్షణం సన్నద్ధం కావాలని సూచించారు. బంగాళాఖాతంలో నెలకొన్న అనుకూల పరిస్థితుల కారణంగా తుపాను ప్రభావం రానున్న 48 గంటల్లో తీవ్రత పెరిగే అవకాశం ఉండడంతో క్షేత్ర స్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు పర్యటించి రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తంగా చేయాలన్నారు.

వ్యవసాయ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని, ఇటువంటి తరుణంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా వరి పంట కోతలు కోసిన రైతులు పంటను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. రైతులు ధాన్యాన్ని జాగ్రత్త చేసుకోవాలని సూచించారు. రైతులకు ఉచితంగా టార్పాలిన్లను ప్రభుత్వం సరఫరా చేస్తోందని చెప్పారు. వాటిని జిల్లా యంత్రాంగం నుంచి రైతులకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు సూచనలు రైతులు పాటించాలన్నారు. సముద్రం అలజడిగా మారుతున్న నేపథ్యంలో మత్స్యకారులు వేటకు వెళ్లరాదని వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేసిందని, ఇప్పటికే చేపలు వెళ్లిన మత్స్యకారులు ఒడ్డుకు చేరుకోవాలన్నారు. విపత్తు నిర్వహణ బృందాలు పరిస్థితులను పరిశీలిస్తూ ఉండాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు, రైతాంగానికి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు.

శతశాతం ఉత్తీర్ణత లక్ష్యం

డివిఇఒ ఆర్.సురేష్ కుమార్

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఉత్తీర్ణతా శాతాన్ని గణనీయంగా పెంపొందించేందుకు ఇంటర్మీడియట్ విద్యాశాఖ 'సంకల్ప్-2026' పేరుతో 50 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించిందని జిల్లా వృత్తి విద్యాశాఖ అధికారి ఆర్.సురేష్ తెలిపారు. ఈమేరకు ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమీషనర్ పి. రంజిత్ బాషా ఉత్తర్వులు జారీ చేశారని చెప్పారు. ఈ కార్యక్రమం అమలుపై ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్‌తో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల వ్యక్తిగత అధ్యయనాన్ని మెరుగుపరచడం, వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక మార్గదర్శకత్వంలో రోజువారీ అధ్యయన పద్ధతిని పర్యవేక్షించడం వంటి అంశాలు 50 రోజుల ప్రణాళికలో చేర్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని వచ్చే ఏడాది ఫిబ్రవరి 20వ తేదీ వరకు కొనసాగనుందన్నారు. సవరించిన కాలపట్టికలో ప్రతిరోజూ సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు 'ప్రత్యేక అధ్యయన గంట'ను కేటాయించారని తెలిపారు. అక్టోబరులో నిర్వహించిన హాఫ్ ఇయర్లీ పరీక్షల ఫలితాల ఆధారంగా విద్యార్థులను ఎ, బి, సి గ్రేడ్‌లుగా విభజించినట్లు వివరించారు. ప్రీ ఫైనల్ పరీక్షల ఫలితాల ఆధారంగా ఈ గ్రేడ్‌లను పునర్‌వ్యవస్థీకరించనున్నట్లు తెలిపారు. ప్రతి వారం కనీసం మూడు కళాశాలలను సందర్శించి కమిషనర్‌కు నివేదిస్తామని తెలిపారు. ప్రతి సబ్జెక్టుకు కేటాయించిన కేర్ టేకర్లు విద్యార్థుల పురోగతిని నమోదు చేసే సబ్జెక్టుల వారీ మానిటరింగ్ రిజిస్టర్ నిర్వహించాలన్నారు. సంకల్ప్-2026 అమల్లో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత ప్రిన్సిపాల్స్, కేర్ టేకర్లు, సబ్జెక్ట్ లెక్చరర్లు సమిష్టిగా బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. సమావేశంలో సీనియర్ ప్రిన్సిపాల్ బొమ్మాళి శ్యాంసుందర్ పాల్గొన్నారు.

డిసెంబరు 30లోగా కమిటీల నియామకం

వైసిపి జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

వైసిపి రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ, వార్డు స్థాయిల్లోని కమిటీలతో పాటు అనుబంధ విభాగ కమిటీల నియామక ప్రక్రియను డిసెంబర్ 30వ తేదీ లోపు తప్పనిసరిగా పూర్తి చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నియామకాలు పూర్తి చేసి, వాటిని డిజిటలైజేషన్ చేయాలని సూచించారు. సంక్రాంతి నాటికి ప్రతి కమిటీ సభ్యునికి ఐడి కార్డు జారీ చేసే ప్రక్రియలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. ఇప్పటికే గ్రామ పంచాయతీ, వార్డు కమిటీల నిర్మాణం పూర్తయితే, వాటిని జతపరిచిన కొత్త ఫార్మాట్ల ప్రకారం పునర్‌వ్యవస్థీకరించాలని తెలిపారు. ఐడి కార్డుల కోసం కమిటీ సభ్యులు తప్పనిసరిగా తమ పాస్‌పోర్ట్ సైజు ఫొటో, ఓటరు కార్డును అందుబాటులో ఉంచుకోలని పేర్కొన్నారు. ఇప్పటివరకు ఎక్కడైనా రెండు పదవుల్లో ఉంటే, వారిని కొత్త ఫార్మాట్లలో మార్చాలని తెలిపారు.

మరిన్ని వార్తల కోసం epaper.prajasakti.com

రోడ్డు ప్రమాదాల నివారణకు సమగ్ర కార్యాచరణ

ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డి

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గిస్తూ ప్రజల ప్రాణ భద్రతను కాపాడేందుకు సమగ్ర కార్యాచరణను అమలు చేస్తున్నట్లు ఎస్‌పి కె.వి మహేశ్వరరెడ్డి తెలిపారు. ప్రజల్లో రహదారి భద్రతపై అవగాహన పెంచే దిశగా పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. ప్రమాద నివారణ చర్యల్లో భాగంగా ప్రధాన చెక్‌పోస్టులు, టోల్‌ప్లాజాల వద్ద రహదారులపై ప్రతిరోజూ అర్ధరాత్రి ఒంటి గంట నుంచి వేకువజామున ఐదు గంటల వరకు ఫేస్ వాష్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దూర ప్రాంతం నుంచి వాహనాలు నడిపే వాహన చోదకులకు చల్లని నీటితో ముఖం కడిగించి, కొంత సమయం సేదతీరిన అనంతరం వాహనాలను రవాణాకి అనుమతిస్తున్నామన్నారు. నో-పార్కింగ్ జోన్లలో ఎవరైనా వాహనాన్ని నిలుపుదల చేస్తే హైవే మొబైల్ వాహనాలు చేరుకుని వాహనాలు పంపించనున్నట్లు తెలిపారు. పార్కింగ్‌కు నిర్దేశించిన ప్రదేశాల్లో వాహనాలు పార్కింగ్ చేసే విధంగా సూచనలు చేయనున్నట్లు చెప్పారు. ఓవర్ స్పీడింగ్, ఓపెన్ డ్రింకింగ్, నో పార్కింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, హెల్మెట్ లేకపోవడం, ట్రిపుల్ రైడింగ్ వంటి అంశాలపై స్పెషల్ డ్రైవ్‌లను అమలు చేస్తామన్నారు. ఈ డ్రైవ్‌లో చలానాలు, వాహన సీజ్, కౌన్సెలింగ్ తదితర చర్యలు తీసుకుంటారని తెలిపారు. ప్రతి ప్రమాద జోన్, ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్‌ల్లో స్పీడ్ లిమిట్, ప్రమాద హెచ్చరిక బోర్డులు, డ్రైవర్లకు సూచనలు ఉండే పెద్ద బోర్డులు అమర్చనున్నట్లు చెప్పారు. బహిరంగ ప్రదేశాల్లో వాహనాల మళ్లింపు, కూడళ్ల తెలిపే పోస్టుల ద్వారా ప్రజల దృష్టికి తీసుకొస్తామన్నారు. పునరావృత ప్రమాద ప్రదేశాలను బ్లాక్ స్పాట్ ప్రాంతాలుగా గుర్తించి, డ్రోన్ కెమెరాల సర్వేలెన్స్ ఆధారంగా ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ ఇంజినీరింగ్ ఆడిట్ నిర్వహించి ట్రాఫిక్ డివైజర్‌లు, స్పీడ్ బ్రేకర్లు, రేడియం స్టిక్కర్లు, డ్రమ్స్, కచ్చితమైన సిగ్నల్స్ అమరిక చేయిస్తామన్నారు. అవసరమైతే కొత్త పాటింగ్, రూట్ రీఅలైన్‌మెంట్ సూచిస్తామన్నారు. కలెక్టర్, ఎస్‌పి ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి, రోడ్డు రవాణా, పంచాయతీరాజ్ విభాగం, మెడికల్ అండ్ హెల్త్, విద్యాశాఖ, 108 తదితర విభాగాలు ప్రతినిధుల సమన్వయంతో నెలవారీ సమీక్షా సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రధాన మార్గాలు ఎన్‌హెచ్-16, బస్ కాంప్లెక్స్, రైల్వే స్టేషన్ మార్గం ప్రాంతం, పట్టణంలోని రద్దీ రోడ్లలో ట్రాఫిక్ నియంత్రణ చర్యలతో 24 గంటల పర్యవేక్షణ కొనసాగుతోందని చెప్పారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్, ఓవర్ స్పీడింగ్, ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్ లేకుండా డ్రైవింగ్, సీటు బెల్టు ఉపయోగించకపోవడం వంటి ఉల్లంఘనలపై రోజువారీగా ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తూ చలానాలు విధిస్తామన్నారు. హైవే మొబైల్ పెట్రోల్స్, హైవేలో అతి వేగంతో ప్రయాణిస్తున్న వాహనాలపై చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక మొబైల్ పెట్రోలింగ్ బృందాలను నియమిస్తున్నట్లు తెలిపారు.

గర్భిణుల పేర్లు నమోదు తప్పనిసరి

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

గర్భిణుల పేర్లు తప్పనిసరిగా నమోదు చేయాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి కె.అనిత తెలిపారు. నగరంలోని జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఇచ్ఛాపురం, సారవకోట, ఎల్ఎన్ పేట మండలాలకు సంబంధించిన ఎఎన్ఎం, ఆశా, అంగన్వాడీ కార్యకర్తలతో గర్భిణుల సంరక్షణ, సురక్షిత ప్రసవాలు, అబార్షన్లపై మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా శిశు సంక్షేమశాఖ పీడీ ఐ.విమలతో కలిసి మాట్లాడారు. గర్భిణులు మొదటి మూడు నెలల్లోపు నమోదు చేసి, పరీక్షలు నిర్వహించి తగు సూచనలు, సలహాలు ఇవ్వాలని సూచించారు. అబార్షన్ అయితే ఆర్.సి.హెచ్‌లో అప్‌లోడ్ చేయాలని, అందుకు గల కారణాలను సేకరించి, తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ మూడు మండలాల్లో లింగ నిష్పత్తిపై వ్యత్యాసానికి గల కారణాలపై చర్చించారు. కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యారోగ్యశాఖ అధికారి మేరీ కేథరిన్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి రామ్‌దాసు, ఐసిడిఎస్ నోడల్ అధికారి పి.మణెమ్మ, వైద్యాధికారులు, డిప్యూటీ డెమో కె.ఎర్రన్న, గణాంక విభాగం, డెమో విభాగం, సూపర్‌వైజర్లు, ఎఎన్ఎంలు, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి అనిత

మహిళలపై హింస నిర్మూలనకు కృషి

జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.హరిబాబు

ప్రజాశక్తి - శ్రీకాకుళం

మహిళలపై హింస నిర్మూలనకు కృషి చేద్దామని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.హరిబాబు తెలిపారు. నగరంలోని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి కార్యాలయం వద్ద మహిళలపై హింస నిర్మూలనకు సంబంధించి అవగాహనా కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. మహిళల హక్కులను ఉపయోగించుకొని తమకు తామే కాపాడుకోవాలన్నారు.

మహిళలకు ఎటువంటి రుసుము లేకుండా న్యాయవాదిని నియమించడంలో, కేసు పరిష్కరించడంలోనూ న్యాయసేవాధికార సంస్థ ముందుండి పనిచేస్తుందని తెలిపారు. ఎటువంటి సమస్యను ఎదుర్కొన్నా సరే స్థానిక న్యాయసేవాధికార సంస్థను ఆశ్రయించి పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి కె.అనిత, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పీడీ డి.విమల తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సమైక్యతా ర్యాలీ

ప్రజాశక్తి - పాతపట్నం

సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలు యువతకు తెలియజేయాలని ఐక్యతా యాత్ర కార్యక్రమం ఉత్తరాంధ్ర కన్వీనర్, ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు అన్నారు. మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా స్మారక కార్యక్రమాల్లో భాగంగా పాతపట్నంలో జాతీయ సమైక్యతా ర్యాలీని మంగళవారం నిర్వహించారు. నీలమణి దుర్గ గుడి నుంచి కె.ఎస్.ఎం ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ కొనసాగింది. యువజన వ్యవహారాలు, క్రీడలు మంత్రిత్వ శాఖ మేరా యువ భారత్, జాతీయ సేవా పథకం జిల్లా శాఖలు సంయుక్తంగా ఈ ర్యాలీని నిర్వహించాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలు యువతకు తెలియజేయాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మాట్లాడుతూ చదువుకున్న యువత విదేశాలకు వెళ్లకుండా వికసిత్ భారత్‌లో పాల్గొని దేశానికి అండగా నిలవాలని కోరారు. మేరా యువ భారత్ డిప్యూటీ డైరెక్టర్ కె.వెంకట్ ఉజ్వల్ మాట్లాడుతూ పటేల్ 150వ జయంతి పురస్కరించుకొని ఆయా పార్లమెంటరీ నియోజకవర్గాల పరిధిలో అక్టోబర్ 31వ తేదీ నుంచి నవంబరు 25వ తేదీ వరకూ విద్యార్థులకు, యువతకు భాగస్వామ్యం చేసి పలు రకాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మేరా యువ భారత్ గణంకాధికారి, కార్యక్రమ సహాయకులు డి.శ్రీనివాసరావు ఆత్మ నిర్భర్‌పై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

CHANGE OF NAME

I, **Kuna Jagan S/o Kuna Papa Rao**, residing at Koppalapeta village, Duppalapadu Panchayat, Kotabommali Mandalam, Srikakulam District. Have change my name from **Kuna jagannadham (old name) to Kuna Jagan (New Name)**. Hence forth I am being called as **Kuna Jagan** as my SSC Certificate and Aadhar card name is also **Kuna Jagan or all purposes.**

CHANGE OF NAME

i, **SAI LAXMI GALI** (old Name), W/o Siva Prasad Gali, Door No:3-1-5, Gara Street, Srikakulam Town, Srikakulam District-AP, Pin- 532001.

Have change my Name from **SAI LAXMI GALI** (old Name) to **SAI LAKSHMI GALI** (New Name) Hence forth iam being called as **SAI LAKSHMI GALI** or All Purposes

మహారాజు శ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు టెక్కలి.
O.S: 7/2024

Between:
బల్ల మల్లేశ్వరరావు .....వాది
And:
పైల సురేష్ .....పతిపాది

To,
పైల సురేష్, & కాశయ్య. 46 సం॥ హిందూ, ఉర్జాము గ్రామం, పంచాయితీ, పోరాకి మండలం శ్రీకాకుళం జిల్లా.

పై నెంబర్ దావాలోగల వాది, ప్రతివాది పై కోర్టులో Performance Certificate/Agreement to sell కొరకు దావా దాఖలు చేయగా, సదరు దావా OS:7/2024 గా వేశారు కాబట్టి పై కోర్టులో తే **27-11-202**దిన వాయిదా ఉన్నది. ఆదినమున ప్రతివాది అయిన మీరు **ఉ॥ 10-30 గం॥లకు** స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై కోర్టునకు పై తేదిన హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకోనవలయును. లేని ఎడల సదరు దావా మీ పరోక్షముందు విమర్శించి తీర్మానించడమగును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //

పేడాడ బాబూరావు
పిటిషనర్ తరుపు న్యాయవాది,
టెక్కలి, శ్రీకాకుళం జిల్లా.

IN THE HONOURABLE COURT OF THE III ADDL. DIST. JUDGE CUM-JUDGE, FAMILY COURT AT SRIKAKULAM
I.A.288/2021 IN O.S.56/2012

Between:-
Vatti Veera Satya Lingam
-----Petitioner/Plaintiff
And:-
Vati Veera Basava Kumar and others
------Respondents/Defendent
Notice Order V.R-20 C.P.C.

To,
(40) Buduginti Swathi, W/o Mohan, D/o late Perisetti Krishnarao, aged 24 years, House- wife, Mettakkivalasa, Amadalavalasa Town and Mandal and Municipality, Srikakulam District.

Whereas in the above-mentioned petition in the above suit OS 56/2012, the decree-holder has applied for the passing of final decree by way

సందడిగా క్రీడా పోటీలు

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

పాఠశాల విద్యార్థులకు రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న స్కూల్ గేమ్స్ పోటీలు మంగళవారం సందడి వాతావరణం మధ్య ప్రారంభమయ్యాయి. స్థానిక రావివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలోని క్రీడా మైదానంలో నిర్వహించిన ఈ పోటీలను ఎంఇఒ దల్లి తులసీరావురెడ్డి, దాసుపురం చిన్నారావులు ప్రారంభించారు. మండలంలోని 20 ఉన్నత పాఠశాలల నుంచి 550 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. బాలురు, బాలికలకు నిర్వహించిన ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారు నియోజకవర్గస్థాయి పోటీల్లో పాల్గొంటారని నిర్వాహకులు బాడాన నారాయణరావు తెలిపారు. ఈ పోటీల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్.యమున, సర్పంచ్ సర్లాన బాలకృష్ణ, మాజీ సర్పంచ్ బడే జగదీశ్వరరావు, ఎంపిటిసి మాజీ సభ్యులు నర్తు కృష్ణారావు, వ్యాయామ ఉపాధ్యాయులు బాడాన నారాయణరావు, లక్ష్మణరాజా, కె.శ్యామలరావు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీకి నౌపడ విద్యార్థులు

ప్రజాశక్తి- సంతబొమ్మాళి

ట్రోఫీ అందుకుంటున్న క్రీడాకారులు

రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్ అండర్-17 కబడ్డీ పోటీల్లో నౌపడ ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభా పటిమను ప్రదర్శించి మెరిశారు. ఈ నెల 21, 22, 23 తేదీల్లో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కబడ్డీ రాష్ట్రస్థాయి పోటీల్లో పాఠశాల విద్యార్థులు కె.వసుంధర, సిహెచ్.గౌరీస్వరూప్, జి.శంకర్‌రెడ్డి, కె.కార్తీక్‌లు జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించి విజయాలు సొంతం చేసుకున్నారు. ఈ పోటీల్లో బాలికలు రెండో స్థానం, బాలురు మూడో స్థానం సాధించి పాఠశాల గర్వకారణంగా నిలిచారని హెచ్ఎం భానుప్రకాష్ అన్నారు. నేషనల్ కబడ్డీ పోటీల్లో ఎపి తరుపున ఆడేందుకు కె.వసుంధర, సిహెచ్.గౌరీస్వరూప్ ఎంపికయ్యారని తెలిపారు. విద్యార్థుల విజయంపై పాఠశాల సిబ్బంది వ్యాయామ ఉపాధ్యాయులు ఎన్.జనార్థనరావు, డి.శ్యామ్ కాంతారావు, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ కె.గిరిబాబు హర్షం వ్యక్తం చేశారు.

ధాన్యం కొనుగోలు చేసేదెప్పుడు?

ప్రజాశక్తి- నందిగాం

ధాన్యం కొనుగోలు ఎప్పుడు చేస్తారని రైతులు ప్రశ్నిస్తున్నారు. గడిచిన 15 రోజులుగా యంత్రాల ద్వారా కోతల కోసి కల్లాల్లోనే ధాన్యం నిలువలో ఉంచి అన్నారు. అయితే వాతావరణ హెచ్చరికలతో ఆందోళన చెందుతూ ధాన్యపు కొనుగోలు చేసేది ఎప్పుడు అంటూ వాపోతున్నారు. ఆరుగాలం కష్టించి శ్రమించి పండించిన పంట కల్లాల్లో ఉండడంతో రైతు కళ్లలో దైన్యం నెలకొంది. మండలంలో 11 మిల్లులు ఉన్నాయి. బ్యాంకు గ్యారంటీ రాకపోవడంతో కొనుగోలు నిలిచిపోయాయి. రైతు సేవా కేంద్రాలతో పాటు పిఎసిఎస్‌లలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు అందుబాటులో వస్తామని ప్రభుత్వం ప్రకటించింది. కానీ దానికనుగుణంగా చర్యలు లేకపోవడంతో రైతులు ధాన్యం వికయించేందుకు నిరీక్షిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి తక్షణమే ధాన్యపు కొనుగోలు చేపట్టాలని పలు గ్రామాలకు చెందిన రైతులు కోరుతున్నారు.

తామరాపల్లి వద్ద రోడ్డుపై ఆరబెట్టిన ధాన్యం

సారవకోట : మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమణమూర్తి

ప్రజాశక్తి- సారవకోట

రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. మండలంలోని బుడితి, లక్ష్మీపురం గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతుల ఇంటికి వెళ్లి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన, టిడిపి మండల అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ, సారవకోట పిఎసిఎస్ అధ్యక్షులు సురవరపు తిరుపతిరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ తర్ర బలరాం, తహశీల్దార్, ఎంపిడిఒ, ఎఒ పాల్గొన్నారు.

నరసన్నపేట : మండలంలోని బొరిగివలసలో నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమంలో టిడిపి పల్లి సీతాపతి, తంగి తారక్, ఇట్రాజు సంతోష్ ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించారు.

మందస : మండలంలోని వీరభద్రలో నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ భావన దుర్యోధన, మామిడి తాతారావు, భావన ఢిల్లీశ్వరరావు, బదకల భాస్కరరావు, పాలిన తాతారావు పాల్గొని రైతుల ఇంటికి వెళ్లి అవగాహన కల్పించారు.

రణస్థలం : రైతులతో మాట్లాడుతున్న అసిస్టెంట్ కలెక్టర్ పృథ్వీరాజ్

రైతన్న సంక్షేమమే లక్ష్యం

వజ్రపుకొత్తూరు : కూటమి ప్రభుత్వ పాలనలో రైతులకు అగ్రతాంబూలం అందుతుందని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. మండలంలోని చిన్న డొకులపాడులో నిర్వహించిన రైతన్న మీకోసంలో పాల్గొని మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లో వంశధార నీరు శివారు ప్రాంత రైతులకు అందించామన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతు ఖాతాలో ప్రభుత్వం సొమ్ము జమచేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంబటి రామకృష్ణ, పి.విఠల్‌రావు, వజ్రపుకొత్తూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు కణితి సురేష్ చౌదరి, పలాస వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ మల్లా శ్రీనివాసరావు, టిడిపి మండల అధ్యక్షుడు సూరాడ మోహనరావు, తహశీల్దార్ సీతారామయ్య, ఎంపిడిఒ రమేష్ నాయుడు, ఎఒ బి.ధనజయ్, పశు వైద్యాధికారి మెట్ట పాపారావు, ఉద్యానవన శాఖ అధికారి శంకర్ దాస్, ఎఎంసి వైస్ చైర్మన్ చంద్రకళ

అసిస్టెంట్ కలెక్టర్ పరిశీలన

రణస్థలం: మండలంలోని రణస్థలంలో నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమం అమలుపై అసిస్టెంట్ కలెక్టర్ డి.పృథ్వీరాజ్ పరిశీలించారు. స్థానిక రైతులు, వ్యవసాయ అధికారులతో మాట్లాడారు. రైతుల ఆదాయం పెంచేలా, వరి పంట నుంచి ఇతర పంటల వైపు రైతులను ప్రోత్సాహించేలా వారికి అవగాహన కల్పించి ప్రణాళికలు తయారు చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. అనంతరం స్థానిక ధాన్యం సేకరణ కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో తహశీల్దార్ సనపల కిరణ్‌కుమార్, సర్పంచ్ భానోజీ నాయుడు, ఎఒ, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

సరుబుజ్జిలి : సరుబుజ్జిలి పంచాయతీలో నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ రోణంకి ఆనందరావు ఆధ్వర్యాన రైతుల ఇంటింటికీ వెళ్లి రైతులకు అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎండ రామారావు, బి.శ్రీను, కూన రమణమూర్తి, జి.అనంతరావు పాల్గొన్నారు.

మెళియాపుట్టి : డిమాండు ఉన్న పంటలను పండించడం ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని పలాస వ్యవసాయ శాఖ ఎడి మండేలా రామారావు అన్నారు. మండలంలోని మర్రిపాడు-సిలో నిర్వహించిన రైతన్న మీకోసం నిర్వహించి రైతుల ఇంటింటికీ వెళ్లి రైతు సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో తహశీల్దార్ బడే పాపారావు, ఎంపిడిఒ నరసింహ ప్రసాద్ పండా, ఎఒ ఎస్.దానకర్ణుడు, టిడిపి మండల ఉపాధ్యక్షులు రవ్వల గణపతిరావు, సర్పంచ్ రవ్వల అనురాధ, సీనియర్ అసిస్టెంట్ జగన్మోహనరావు పాల్గొన్నారు.

లావేరు : అధిక ఆదాయం వచ్చే వాణిజ్య పంటలు సాగుపై రైతులు దృష్టి సారించి సాగు చేయాలని ఆర్‌డిఒ కె.సాయిప్రత్యూష అన్నారు. మండలంలోని గురుగుబిల్లిలో నిర్వహించిన రైతన్న మీకోసంలో పాల్గొన్నారు. రైతుల ఇంటింటికీ వెళ్లి రైతులకు అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ బాడిత కళ్యాణి, తహశీల్దార్ గురుగుబిల్లి ఈశ్వర శ్రీనివాసురావు, ఎంపిడిఒ పేడాడ వెంకటారాజు, ఎఒ మహేష్‌నాయుడు, ఎఇఒ బగాది ప్రమీల, తాళ్లవలస మాజీ సర్పంచ్ ముప్పిడి మురళీమోహన్

లావేరు : మాట్లాడుతున్న ఆర్‌డిఒ సాయిప్రత్యూష

వజ్రపుకొత్తూరు : మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిరీష

పాల్గొన్నారు.

సోంపేట : మండలంలోని పలాసపురం, నూకలూరు, తాళభద్ర గ్రామాల్లో నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమంలో సోంపేట సహాయ సంచాలకులు టి.భవానీశంకరరావు, ఎఒ బి.నరసింహమూర్తి, బారువపేట, కర్తలపాలెం, సుంకిడి గ్రామాల్లో తహశీల్దార్ పాల్గొన్నారు. అనంతరం మాలగోవిందపురం రైతు సేవ కేంద్రాలను సందర్శించారు.

కవిటి: రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎఎంసి చైర్మన్ మణిచంద్ర ప్రకాష్, ప్రత్యేక అధికారి చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని లండారిపుట్టుగ, బొరివంక, జగతి తదితర గ్రామాల్లో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ రైతుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, రాబోయే కాలంలో అమలు చేయనున్న కార్యక్రమాల వివరాలు తెలియజేశారు. గ్రామాల్లో రైతుల ఇళ్లకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పోస్టర్లను అందించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి పిరియా శ్రీదేవి, టిడిపి మండల అధ్యక్షుడు పొందల కృష్ణారావు, బెందాళం విజయ్ కృష్ణ, బల్లెడ జయప్రకాష్ పాల్గొన్నారు.

కవిటి : పోస్టర్‌ను అందజేస్తున్న మణిచంద్ర ప్రకాష్

క్రీడలతో మానసికోల్లాసం

ప్రజాశక్తి- నందిగాం

క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని పలాస డివిజన్ ఉపవిద్యాశాఖాధికారి పి.విలియమ్స్ అన్నారు. మండలంలోని నౌగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మండలస్థాయి క్రీడా పోటీలు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాల విద్యలో క్రీడలు ఒక భాగమని అన్నారు. అనంతరం సర్పంచ్ పుష్పాసత్యం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటమిని కూడా అంగీకరించే మనస్తత్వం ఉండాలన్నారు. గ్రామానికి చెందిన యువకులు క్రీడాకారులకు క్రీడా దుస్తులను విరాళంగా అందజేశారు. గ్రామానికి చెందిన బెహరా దేవి వ్యాయామ ఉపాధ్యాయులకు అవసరమైన క్రీడా దుస్తులను విరాళంగా అందించారు. ప్రధానోపాధ్యాయులు పి.వేణుగోపాలరావు పర్యవేక్షణలో నిర్వహించిన ఈ మండలస్థాయి క్రీడా పోటీల్లో భాగంగా కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, టెన్నీకాయిట్ పోటీలు రెండు రోజుల పాటు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడాశాఖాధికారి టి.శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయుల సంఘ జిల్లా కోశాధికారి చిలుకు కృష్ణారావు, ఎంఇఒ సింహాచలం, చిన్నారావు, ప్రధానోపాధ్యాయులు చెల్లి వెంకటరమణ, టి.గుణశేఖర్, బాబూరావు, భానుమూర్తి, రాజు పాల్గొన్నారు.

క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న విలియమ్స్

ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణే ధ్యేయం

ప్రజాశక్తి- నందిగాం

ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణే ధ్యేయమని యుటిఎఫ్ నాయకులు ప్రతిజ్ఞ చేశారు. యుటిఎఫ్ నందిగామ మండల నూతన కార్యవర్గాన్ని మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మంగళవారం నిర్వహించారు. ఎన్నికల అధికారిగా జిల్లా కార్యదర్శి బాలక శంకరరావు, పరిశీలకునిగా రాష్ట్ర కౌన్సిలర్ బల్ల చిట్టిబాబు వ్యవహరించారు. ముఖ్య అతిథులుగా జిల్లా సహాధ్యక్షులు కె.దాలయ్య, జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.కామేశ్వరరావు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మండల కౌన్సిల్‌లో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా కె.కుమారస్వామి, వై.గణపతిరావు, గౌరవాధ్యక్షునిగా కె.ధర్మారావు, సహాధ్యక్షునిగా ఎస్.శివప్రసాద్, ఎం.బాలామణి, ట్రెజరర్‌గా కె.సురేష్‌కుమార్, 9 మంది కార్యదర్శులు, 8 మంది జిల్లా కౌన్సిలర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మాట్లాడుతన్న యుటిఎఫ్ నాయకులు

అస్వస్థతతో గర్భిణి మృతి

ప్రజాశక్తి- కంచిలి

ధనలక్ష్మి (ఫైల్)

మండలంలోని అర్జునపురానికి చెందిన కాయ ధనలక్ష్మి (26) గర్భిణి తీవ్ర అస్వస్థతకు గురై సోమవారం రాత్రి మృతి చెందింది. ధనలక్ష్మికి ఏడాది క్రితం ఇచ్చాపురం మండలం మండపల్లికి చెందిన కాయ శివతో వివాహమైంది. ప్రస్తుతం ఆమె ఎనిమిది నెలల గర్భిణి. తల్లిదండ్రులతో స్వగ్రామంలో ఉంది. సోమవారం రాత్రి భోజనం చేస్తుండగా ఆమె అస్వస్థతకు గురికావడంతో కుటుంబ సభ్యులు వెంటనే సోంపేటలోని ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ వైద్యులు అందుబాటులో లేకపోవడంతో మరో రెండు ఆస్పత్రులకు తీసుకెళ్లారు. అక్కడ నుంచి సుమారు 11 గంటల ప్రాంతంలో ప్రభుత్వాస్పత్రికి తీసుకొచ్చారు. అప్పటికే ధనలక్ష్మి తీవ్ర అస్వస్థతకు గురై మృతి చెందినట్లు వైద్యులు మూల జోగినాయుడు తెలిపారు. సంఘటనపై సోంపేట ఎస్ఐ లవరాజు దర్యాప్తు చేస్తున్నారు.

మాట్లాడుతున్న సిఐ శ్రీనివాసరావు

నియోజకవర్గంలో 250 టీచర్ల భర్తీ

విప్ అశోక్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ప్రభుత్వ విప్ అశోక్

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

ఇటీవల డిఎస్‌సి ద్వారా ఇచ్ఛాపురం నియోజకవర్గానికి 250 ఉపాధ్యాయులు పోస్టులు తెచ్చుకున్నామని ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ అన్నారు. పట్టణంలో కృష్ణతేజ ఫంక్షన్ హాల్‌లో నూతన ఉపాధ్యాయుల ఐక్యవేదిక సంఘాల ఆత్మీక సమావేశం మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యాన విద్యాశాఖ అద్భుతంగా పనిచేస్తుందని అన్నారు. మీరంతా ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువచ్చే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయాలన్నారు. అనంతరం నూతన ఉపాధ్యాయులకు దుశ్శాలువ కప్పి సన్మానించారు. కార్యక్రమంలో ఎంఇఒలు అప్పారావు, విశ్వనాథం, ఉపాధ్యాయ సంఘ నాయకులు శంకరం, సత్యమయ్య, గుడియా శ్రీనివాససాహు, తారకేశ్వరరావు, నాగేశ్వరరావు, చంద్రశేఖర్, లిమ్మయి, టిడిపి నాయకులు పత్రి తవిటయ్య, నందిగాం కోటేశ్వరరావు, కార్పొరేషన్ చైర్మన్ కొండ శంకర్‌రెడ్డి, ఆసి లీలారాణి పాల్గొన్నారు.

నిలదీస్తున్న సభ్యులు

తుపాను సరుకుల పంపిణీ ఎప్పుడు?

మండల సమావేశంలో సభ్యుల నిలదీత

ప్రజాశక్తి- సంతబొమ్మాళి

మొంథా తుపాను దాటిపోయి నెల రోజులు అవుతున్నా... మత్స్యకార గ్రామాలకు వచ్చిన బియ్యం, ఉల్లిపాయలు, బంగాళా దుంపలను ఎందుకు పంపిణీ చేయలేదని మత్స్యశాఖ అధికారి ధర్మరాజు పాత్రోను సర్పంచ్‌లు, ఎంపిటిసిలు నిలదీశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి మేరుగు రాజేశ్వరి అధ్యక్షతన మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల సమావేశం నిర్వహించారు. సమావేశంలో మత్స్యశాఖపై ప్రశ్నల వర్షం కురిసింది. వచ్చిన ఉల్లిపాయలు, బంగాళ దుంపలు కుళ్లిపోయాయని, అవి పందులూ తినలేని పరిస్థితి వచ్చిందని ఎంపిపి రాజేశ్వరి, సర్పంచ్ జోగి రాములమ్మ, ఎంపిటిసి సూరాడ రాజారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనర్హ మత్స్యకారులకు తుపాను నష్టపరిహారం వెళ్లిందని జగన్నాథపురం సర్పంచ్ రాములమ్మ ఆరోపించారు. ఎంపిటిసిల గౌరవ వేతనం నిలిచిపోయిన విషయంపై సభ్యులు ఎంపిడిఒను నిలదీశారు. దీనిపై ఎంపిడిఒ జయంతి ప్రసాద్ బడ్జెట్ కోసం అప్లై చేసినట్టు పేర్కొనగా, ఎక్కడ సమస్య తలెత్తిందో తెలిపాలని సభ్యులు కోరారు. కోటపాడు పంచాయతీలో రాజకీయ కక్షతో పౌజ్ పింఛన్లు నిలిపివేస్తున్నారని సర్పంచ్ కోత ఇందిర ఫిర్యాదు చేశారు. ఉమిలాడ అంగన్వాడీలో పిల్లలకు కుళ్లిన గుడ్లు పంపిణీ చేశారని ఎంపిపి మండిపడ్డారు. గృహనిర్మాణ అధికారి నవ్య ఈ నెల 30లోపు గ్రామీణ ఆవాస్ యోజనకు అర్హులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సీతానగర తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని నౌపడ సర్పంచ్ బృందాదేవి రవికుమార్ కోరారు. ఉపాధి హామీ నిధుల వివరాలు సర్పంచ్‌కు తెలియజేయకపోవడంపై ఆమె ఆగ్రహం తెలిపారు. సర్పంచ్ లేకుండానే తీర్మానాలు తీసుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. సమావేశంలో వైస్ ఎంపిపి పొందల తులసమ్మ, తహశీల్దార్ హేమసుందర్‌రావు, ఎంఇఒ చిన్నవాడు, పిఎసిఎస్ అధ్యక్షుడు కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

గంజాయితో వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి- నరసన్నపేట

మండలంలో పోలీసులు వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా గంజాయితో వ్యక్తి పట్టుబడినట్లు సిఐ శ్రీనివాసరావు తెలిపారు. సిఐ కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. కర్నాటక రాష్ట్రానికి చెందిన షేక్ రియాజ్ మహమ్మద్ అనే వ్యక్తి మడపాం టోల్ గేట్ వద్ద వాహనాల తనిఖీలు చేస్తుండగా, 20 కేజీలు గంజాయితో పట్టుబడ్డారు. గంజాయిని స్వాధీనం చేసుకుని ఆయనను అరెస్టు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

రోడ్లపై ఎలుగుల సంచారం

ప్రజాశక్తి - మందస

మండలంలోని బొడ్డూరులో పట్టపగలే మూడు ఎలుగు రోడ్లపై మంగళవారం సంచరించారు. వీటిని చూసిన గ్రామస్తులు భయభ్రాంతులకు గురై పరుగులు తీశారు. గ్రామస్తులు సాయంత్రం పూట ప్రజలు తమ పనులు నిర్వహిస్తుండగా... హఠాత్తుగా పక్కనే ఉన్న జీడి తోటల నుంచి మూడు ఎలుగులు వచ్చాయి. వీటిని చూసిన గ్రామస్తులు భయభ్రాంతులతో ఇళ్లలోకి పరుగులు తీశారు.

రాష్ట్రస్థాయి పోటీలకు మాణిక్యపురం విద్యార్థులు

ప్రజాశక్తి- కవిటి

ఎంపికైన విద్యార్థులు

మండలంలోని మాణిక్యపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి అండర్-7 (ఎస్‌జిఎఫ్) బేస్‌బాల్ విభాగంలో ఆరుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికయ్యారు. పదో తరగతికి చెందిన విద్యార్థులు జయ దలాయ్, జీతా నాయక్, పత్రి వాసుదేవ్, 9వ తరగతి విద్యార్థి కాళిదాసు సాహు, అలాగే యలమంచి కార్తీక్, కరిష్మా కుమారి సాహు రాష్ట్రస్థాయిలో పాఠశాలకు ప్రాతినిధ్యం వహించనున్నారు. నవంబరు 27 నుంచి 29 వరకు నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో నిర్వహించనున్న ఈ పోటీల్లో మరింత ప్రతిభ కనబరచాలని ప్రధానోపాధ్యాయులు మజ్జి వైకుంఠరావు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల ఎంపికపై పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొని క్రీడాకారులను అభినందించారు. వ్యాయామ ఉపాధ్యాయులు రవికుమార్ మహంతి, ఎం.తోటారావు కృషిని హెచ్ఎం ప్రశంసించారు.

అదనపు గదులు పరిశీలన



మాట్లాడుతున్న బాబు

శ్రీకాకుళం రూరల్: కలెక్టర్ మంజూరు చేసిన మరమ్మతు పనులకు సంబంధించి నూతన డిగ్రీ కళాశాలను ప్రారంభానికి అవసరమైన అదనపు గదుల నిర్మాణాలను రాష్ట్ర విద్యా సంక్షేమ మౌలిక వసతుల డైరెక్టర్ పి.ఎం.జె.బాబు మంగళవారం పరిశీలించారు. పెద్దపాడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల కళాశాలను సందర్శించారు. పెద్దపాడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకులం కళాశాలను సందర్శించి ఇందులో భాగంగా జిల్లా కో-ఆర్డినేటర్ వై.యశోదలక్ష్మి, పాఠశాల, కళాశాల ప్రిన్సిపాళ్లు శ్రీనివాస్‌దేవి కళాశాలకు కావాల్సిన క్రీడా మైదానం, తాగునీరు సదుపాయం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఎఇ కిరణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

గత ప్రభుత్వ హయాంలో ఇళ్ల నిర్మించుకున్న లబ్ధిదారులకు సంగం బిల్లులు పడి... మిగిలినవి పెండింగ్‌లో ఉన్నాయని, వారిని లబ్ధిదారులకు అందించాలని సభ్యులు కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి రోణంకి ఉమామల్లేశ్వరరావు అధ్యక్షతన మంగళవారం మండల సమావేశం నిర్వహించారు. ప్రస్తుత ఓటర్ లిస్టుల్లో కుటుంబ సభ్యులు పేర్లు వరుస క్రమంగా లేవని, వాటిని సరిచేయాలని, శ్రీపురం కూరగాయల మార్కెట్ వద్ద శితలగిడ్డంగి నిర్మించాలని రెవెన్యూ అధికారులు ప్రసాదరావును ఎంపిటిసి బొడ్డు అప్పన్న కోరారు. ఉపాధిహామీ కూలీలు తప్పనిసరిగా ఇకెవైసి చేయించుకోవాలని, ప్రభుత్వం నుంచి ఇళ్ల మంజూరు కావాలంటే వారికి తప్పని సరిగా జాబ్‌కార్డు తీసుకోవాలని ఉపాధి హామీ ఎపిఒ జి.హరిప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఒ కె.ఫణీంద్రకుమార్, వైస్ ఎంపిపి దుక్క రోజారామకృష్ణ, పిఎసిఎస్ అధ్యక్షులు వెలమల కామేశ్వరరావు, సభ్యులు హేమసుందరరాజు, బి.దివాకర్, పి.వెంకటరావు, మండల పరిషత్ కార్యాలయ ఎఒ నారాయణరావు పాల్గొన్నారు.

కార్గో ఎయిర్‌పోర్టును రద్దు చేయాలి

ప్రజాశక్తి- మందస

నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

కార్గో ఎయిర్ పోర్టు నిర్ణయాన్ని తక్షణమే రద్దు చేయాలని కార్గో ఎయిర్ పోర్ట్ వ్యతిరేక కమిటీ అధ్యక్షుడు కొమర వాసు డిమాండ్ చేశారు. ఈ నెల 18న బాధిత రైతులు ఆర్‌డిఒ కార్యాలయం ధర్నాకు వెళ్తున్న రైతులను పోలీసులు నిర్బంధానికి వ్యతిరేకంగా బిడిమిలో నల్లబ్యాడ్జీలు ధరించి మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాస్వామ్య బద్ధంగా గాంధీజీ భావజాలంతో ప్రజా శాంతియుతంగా పోరాటం చేస్తున్నా మా మనోభావాలు దెబ్బతింటున్నాయని అన్నారు. ఇక నుంచి బాధిత రైతులు చేస్తున్న ప్రజా పోరాటంపై కూడా తప్పుడు ప్రచారం చేస్తే ఊరుకునేది లేదని గట్టిగా హెచ్చరించారు. బాధిత రైతులు అనుమతి లేకుండా మా భూముల్లో అడుగు పెట్టారదని హెచ్చరించారు. కార్యక్రమంలో దున్న హరికృష్ణ, తెప్పల గున్నయ్య, ఇరోతు కృష్ణారావు, జుత్తు నారాయణ, జుత్తు కొటేష్, జుత్తు చంద్రమ్మ, గుంటు లోకనాథం, జుత్తు ధర్మరాజు, తిమ్మల రాములమ్మ, మెట్టూరి లక్ష్మి పాల్గొన్నారు.

సన్మానిస్తున్న రవికుమార్

మురళికి సన్మానం

ఆమదాలవలస : వైసిపి రాష్ట్ర కళింగ సామాజికవర్గ అధ్యక్షునిగా ఇటీవల నియమితులైన ఆరంగి మురళిని వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ పట్టణంలోని నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా సత్కరించారు. కళింగుల అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలను మరింత బలోపేతం చేస్తానని మురళి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో చింతాడ అనిల్ కుమార్, వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బొడ్డేపల్లి రమేష్ కుమార్, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, ఖండాపు గోవిందరావు, అత్తులూరి రవికాంత్, పొడుగు శ్రీనివాసరావు, ఎన్ని రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణభారతి విద్యార్థుల ప్రతిభ

ఇచ్ఛాపురం: స్థానిక స్వర్ణభారతి విద్యా సంస్థలకు చెందిన నలుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీలకు అర్హత సాధించారని విద్యా సంస్థల వైర్మన్ చాట్ల తులసీదాస్‌రెడ్డి తెలిపారు. కళాశాలలో వారిని మంగళవారం అభినందించారు. వీరిలో కౌశికీ, మధు మోహన్, యోరీగేష్ (అండర్-14), సంతో (అండర్-17)లో ఎంపికయ్యారు. ఈ నెల 29, 30 తేదీల్లో విజయవాడలో రాష్ట్రస్థాయి పోటీలకు సన్నద్ధమయ్యారు. కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ చాట్ల మహేశ్వరి, ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఎంపికైన విద్యార్థులు

పింఛనే దిక్కయ్యా...

రాజకీయ ఒత్తిళ్లతో నిలిచిన వైనం

ప్రజాశక్తి- మందస

కూటమి ప్రభుత్వం వచ్చాయ పింఛను ఇస్తామని చెప్పి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పింఛను విధానంలో కీలక మార్పులు చేసింది. భర్త మృతి చెందాని వెంటనే పౌచ్ ప

ఎన్నికైన నూతన కమిటీ

ఎపియుసి నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి- కవిటి

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఎపియుసి) సర్వసభ్య సమావేశం మండల ప్రాథమిక పాఠశాల కవిటిలో మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీలో అధ్యక్షునిగా భగవాన్ బెహరా, ప్రధాన కార్యదర్శిగా దుద్ది శరత్‌బాబు బాధ్యతలు చేపట్టారు. ఉపాధ్యక్షునిగా గిరిధర్ ప్రధాన్, తులసీప్రధాన్, ఆర్థిక కార్యదర్శిగా బొత్స కోటేశ్వరరావు, కార్యదర్శులుగా ఐ.పాపారావు, బి.వంశీకృష్ణ, సయ్యద్ హాజీలను ఎన్నుకున్నారు. మండల గౌరవాధ్యక్షునిగా ఆనింగి నాగేశ్వరరావు ఎంపికయ్యారు. ఈ వివరాలను జిల్లా ప్రధాన కార్యదర్శి కీలు సోమేశ్వరరావు వెల్లడించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిఆర్‌సిని తక్షణమే అమలు చేయాలని, అంతవరకు 30 శాతం ఐఆర్ ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు.

లోగోను ఆవిష్కరిస్తున్న శ్రీనివాసరావు

ఐతం రైజ్ ఇంక్యుబేటర్ లోగో ఆవిష్కరణ

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

టెక్కలి ఐతమ్ ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన 'ఐతం రైజ్ ఇంక్యుబేటర్' అధికారిక లోగో, వెబ్‌సైట్‌ను మంగళవారం ఎకో సిస్టమ్ అభివృద్ధి నిపుణుడు, తహబ్ మాజీ సిఇఒ డాక్టర్ మహంకాళి శ్రీనివాసరావు (ఎంఎస్ఆర్) ఆవిష్కరించారని కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి వి నాగేశ్వరావు తెలిపారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా సాంకేతిక రంగంలో జరుగుతున్న వేగవంతమైన మార్పులకు అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేయడం, వారిని స్టార్టప్ ప్రపంచానికి అనుసంధానం చేయడం లక్ష్యంగా రైజ్ ఇన్క్యూబేటర్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రూరల్ ఎస్‌ఐని కలిసిన టిడిపి నాయకులు

ఇచ్ఛాపురం : ఇచ్ఛాపురం రూరల్ ఎస్‌ఐగా బాధ్యతలు చేపట్టిన ఆర్.జనార్దనరావును టిడిపి నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు లోపింటి పద్మనాభం, కార్యదర్శి కామేశ్వరరావు, దక్కత ఢిల్లీరావు, పిఎసిఎస్ అధ్యక్షులు పెద్దిన బాబ్జి, మెరుగు సూర్యనారాయణరెడ్డి, గిన్ని బాలరాజు, బోర ప్రసాద్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పరిశీలన

టెక్కలి : పట్టణంలోని భవానీనగర్ ప్రాంతంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను ఆర్‌డిఒ ఎం.కృష్ణమూర్తి మంగళవారం పరిశీలించారు. భవానీనగర్‌లో చేపడుతున్న కాలువలు, రోడ్లు పనులను పరిశీలించి సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. పనులు నిర్మాణంలోను, అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపించవద్దని కోరారు. ఈయనతో పాటు తహశీల్దార్ సత్యం, పిఆర్‌డి ఇ.సుధాకర్, ఎంపిడిఒ రేణుక, కార్యదర్శి వెంకట శ్రీనివాస్, టిడిపి నాయకులు కోరాడ రాంప్రసాద్, టి.ఎస్.ఎన్.రమణ, సుదర్శనరావు, మోణంగి కృష్ణారావు పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న ఆర్‌డిఒ కృష్ణమూర్తి

మహిళా చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి- మందస

మహిళలు తమకు కల్పించిన చట్టాలతో రక్షణ పొందాలని ఆరో అదనపు జిల్లా జడ్జి కిషోర్‌బాబు అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో మహిళలకు మంగళవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు సమాజంలో మెరుగైన జీవితాన్ని గడపాలని అన్నారు. వివిధ రూపాల్లో మహిళలు ఎదుర్కొంటున్న ఆకృత్యాలను న్యాయ సహాయం పొందడం ద్వారా రక్షణ కలుగుతుందని తెలియజేశారు. ప్రస్తుతం సమాజంలో మహిళలు ధైర్యంతో ముందడుగు వేస్తే ప్రభుత్వం వారి అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. సీనియర్ న్యాయవాది ఎర్రగుంట్ల కృష్ణమోహన్, అధ్యక్షత వహించిన సమావేశంలో సోంపేట బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు మడ్డు సర్వేశ్వరరావు, గుంట పున్నయ్య, శ్రీనివాసరావు, వెలుగు సిఎఫ్‌లు శోభ, శారద, నీరజ, నాగమణి, గాయత్రి, కిషోర్, ఐసిడిఎస్ సిబ్బంది రామలక్ష్మి పాల్గొన్నారు.

ఆమదాలవలస: మహిళా చట్టాలపై ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి

మందస : మాట్లాడుతున్న జడ్జి కిషోర్‌బాబు

బి.రమ్య అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో స్వయం సహాయక సంఘ సభ్యులకు అంతర్జాతీయ మహిళలపై హింస నిరోధక దినోత్సవం సందర్భంగా చట్టాలపై మహిళలకు అవగాహన కల్పించారు. మహిళలపై జరిగే హింసను అరికట్టేందుకు వారికి చట్టపరమైన రక్షణలపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నెపు సత్యనారాయణ, న్యాయవాదులు ఎస్.గోవిందరావు కె.త్రినాథరావు, తమ్మినేని అన్నంనాయకుడు, హనుమంతు అచ్చెంనాయుడు, బొడ్డేపల్లి మోహనరావు, బి.గోవిందరాజులు, పి.మోహనరావు, దామోదరరావు పాల్గొన్నారు.

కొత్తూరు : 18 ఏళ్ల నిండకుండా బాల్యవాహాలు చేయరాదని స్థానిక జూనియర్ సివిల్ కోర్టు జడ్జి కండికట్ల రాణి అన్నారు. మండలంలోని కలిగాంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. డ్రైవింగ్ చేస్తూ సెల్ ఫోన్లు వాడరాదన్నారు. కార్యక్రమంలో మండల బారు అసోసియేషన్ అధ్యక్షులు ఎం.అప్పారావు, న్యాయవాది వి.సుధాకర్‌లు పాల్గొన్నారు.

టెక్కలి: మహిళలపై జరుగుతున్న హింసని నిర్మూలించాల్సిన అవసరం ఉందని టెక్కలి సీనియర్ సివిల్ జడ్జి బి.నిర్మల అన్నారు. స్థానిక మహిళా సమాఖ్య భవనంలో మంగళవారం నిర్వహించిన మహిళా సదస్సులో పాల్గొని మాట్లాడారు. మహిళలను మానసికంగా, శారీరకంగా హింసించడం చట్టరీత్యానేరమని అన్నారు. గృహహింస చట్టాలపై అవగాహన ఉండాలన్నారు. మహిళలు మరింతగా చైతన్యం కావాల్సి ఉందన్నారు. సమావేశంలో టెక్కలి బార్ అసోసియేషన్ అధ్యక్షులు పినకాన అజయ్‌కుమార్, ఎజిపి దివ్వల వివేకానంద, సమాఖ్య అధ్యక్షులు సనపల జయలక్ష్మి పాల్గొన్నారు.

విఆర్‌ఎల సమస్యలు పరిష్కరించాలి

టెక్కలి : రెవెన్యూ శాఖలో విధులు నిర్వర్తిస్తున్న విఆర్‌ఎల సమస్యలు పరిష్కారంలో చొరవ చూపాలని కోరారు. ఈ మేరకు ఆర్‌డిఒ ఎం.కృష్ణమూర్తిని మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. అర్హులైన వారికి ఉద్యోగోన్నతి కల్పించాలన్నారు. ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. కనీస వేతనం అమలు చేయాలన్నారు. వినతిపత్రం అందించిన వారిలో సంఘ నాయకులు పాల్గొన్నారు.

తనిఖీ చేస్తున్న పోలీసులు

ముమ్మర తనిఖీలు

పొందూరు: పొందూరు మండల కేంద్రంలో ఎస్ఐ వి.సత్యనారాయణ ఆధ్వర్యాన మంగళవారం డాగ్స్ స్వాడ్‌తో ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. పొందూరు పట్టణంలోని ఆర్‌టిసి కాంప్లెక్స్ ఆవరణంలోనూ, వివిధ దుకాణాల్లో తనిఖీలు చేశారు. ఈయనతో పాటు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

మురళిని సత్కరిస్తున్న చైర్‌పర్సన్ విజయ

జెడ్‌పి చైర్‌పర్సన్‌ను కలిసిన మురళి

కవిటి : వైసిపి రాష్ట్ర కళింగ కార్పొరేషన్ అధ్యక్షునిగా ఎన్నికైన ఆరింగి మురళి మంగళవారం ఉదయం జెడ్‌పి చైర్‌పర్సన్ పిరియా విజయను బల్లిపుట్టగలోని ఆమె స్వగృహంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. సాదర స్వాగతం మధ్య నిర్వహించిన ఈ సమావేశంలో మురళి విజయకు శాలువా కప్పి ఘన సత్కారం చేశారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతూ, కళింగ సమాజ అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. అనంతరం చైర్‌పర్సన్ కూడా మురళిని అభినం దిస్తూ సత్కరించారు. కార్యక్రమంలో నియోజక వర్గంలోని వైసిపి కళింగ నాయకులు పాల్గొన్నారు.

పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

ధ్రువపత్రం అందజేస్తున్న ప్రిన్సిపాల్ సూర్యచంద్రరావు

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సూర్యచంద్రరావు అన్నారు. శ్రీకాకుళం పట్టణంలో స్థానిక మహిళా డిగ్రీ కళాశాలలో ఎపి సూక్ష్మ చిన్న మధ్య పారిశ్రామిక విభాగం వరల్డ్ బ్యాంకు సహాయంతో ప్రొజెక్ట్ ద్వారా పారిశ్రామిక శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. మహిళలు పారిశ్రామిక రంగంపై దృష్టిపెట్టాలని అన్నారు. ఎంబిఎ, ఇంజినీరింగ్ వంటి ఉన్నత చదువులు చదివిన వారు ప్రభుత్వ ప్రోత్సాహం సద్వినియోగం చేసుకొని ఆర్థిక ప్రగతి సాధించాలని చెప్పారు. పారిశ్రామిక రంగంలో మంచి భవిష్యత్ ఉంటుందని అన్నారు. పలు కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా రుణాలు సైతం ఔత్సాహిక పారిశ్రామిక వేర్తలకు కేటాయిస్తున్నట్లు వివరించారు. కామర్స్ అధ్యాపకులు డాక్టర్ కృష్ణారావు, జి.అరుణ్‌కుమార్, ప్రాజెక్టు ఇన్‌ఛార్జి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రాజెక్టు ఇన్‌ఛార్జి అరుణ్‌కుమార్, సిబ్బంది కె.ఎ.రాజు, ఏలియో, సంతోష్‌పట్నాయక్, లలితభాయ్, అనిల్‌కుమార్, బన్ని తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా మ్యాథ్స్ ఒలింపియాడ్ పరీక్షలు

ప్రజాశక్తి- కంచిలి

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఇంటర్నేషనల్ మ్యాథ్స్ ఒలింపియాడ్ పరీక్షలను హెచ్ఎంఎస్ చాణిక్య ఆధ్వర్యాన నిర్వహించారు. ఈ పరీక్షలకు మొత్తం 96 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, 89 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు. ఈ పరీక్షల్లో అర్హత సంపాదించిన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌తో పాటు నగదు ప్రోత్సాహకాలు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.ప్రసాదరావు, అశోక్, సుధాకర్,

పరీక్ష రాస్తున్న విద్యార్థులు

ప్రకాష్, అశోక్, సుధాకర్ పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించారు.

నగదు అందిస్తున్న కేశవరావు కుటుంబ సభ్యులు

ప్రజాశక్తి- కవిటి

మండలంలోని గొండ్యాలపుట్టుగకు చెందిన కీర్తిశేషులు పొందూరు కేశవరావు పలు రకాల వ్యాపారాలు చేస్తూ స్థానికంగా చాలామందికి ఉపాధి కల్పించారు.

తండ్రి వారసత్వం

అంతేకాకుండా ఆపదలో ఉన్నవారికి పక్కవారికి తెలియకుండానే సాయం చేసేవారు. ప్రస్తుతం అతని కుటుంబ సభ్యులు అదే పని చేశారు. గ్రామానికి చెందిన రమేష్ అకాల మరణంతో దిక్కులేనిదైన అతని కుటుంబానికి అండగా నిలిచారు. కేశవరావు కోడలు, కూతుళ్లు మంగళవారం ఉదయం రమేష్ భార్యను పరామర్శించి తక్షణ సాయంగా రూ.10వేలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

పరిశీలిస్తున్న డిఎల్‌పిఒ రమణ

చెత్త సంపద కేంద్రాలు పరిశీలన

ప్రజాశక్తి- మెళియాపుట్టి

మండలంలోని పెద్దలక్ష్మీపురం, గంగరాజపురం చెత్త సంపద కేంద్రాలను టెక్కలి డిఎల్‌పిఒ రమణ మంగళవారం సందర్శించారు. కేంద్రాల్లో నిర్వహిస్తున్న చెత్త వడపోత, శుభ్రత నిర్వహణ, వ్యర్థపదార్థాల రీసైక్లింగ్ విధానాలను పరిశీలించారు. సమగ్ర సుభ్రత నిర్వహణలో భాగంగా గ్రామస్థాయిలో చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి బి.ఉదయ్‌కుమార్, కార్యదర్శులు వి.వాసుదేవరావు, శివాజీ, సౌందర్య, మీనా, ఝాన్సీ, శ్రావణి పాల్గొన్నారు

'దివ్వల' ఔదార్యం

టెక్కలి : టెక్కలి పట్టణానికి చెందిన దివ్వల జగదీష్ చంద్ర విద్యాసాగర్ తన ఔదార్యాన్ని చాటుకున్నారు. తెంబురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గతేడాది పదో తరగతి ఫలితాల్లో 500 పైబడి మార్కులు సాధించిన 16 మంది విద్యార్థులకు మంగళవారం ఆర్థికసాయం అందించారు. కీర్తిశేషులు న్యాయవాది దివ్వల గవరయ్య కుమారుడు విద్యాసాగర్ 500 మార్కులకు పైబడి వచ్చిన 16 మంది విద్యార్థులకు రూ.5 వేలు చొప్పున నగదు పురస్కారాన్ని అందించారు. విద్యాసాగర్ ఔన్నత్యాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇందిరాదేవి, ఎజిపి దివ్వల వివేకానంద, ఉపాధ్యాయులు అభినందించారు.

రాజేష్ సహాయం

ప్రజాశక్తి- కవిటి

జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ లోళ్ల రాజేష్ తన ఉదారత చాటుకున్నారు. వేట కోసం గుజరాత్ వెళ్లి అక్కడ సముద్రంలో వంట చేస్తుండగా స్టవ్ పేలి తీవ్రంగా గాయపడ్డ కాసాసుకుద్దికి చెందిన వంక చంద్రరావు కుటుంబాన్ని మంగళవారం పరామర్శించారు. చంద్రరావు పిల్లలతో మాట్లాడి ధైర్యం చెప్పారు. తక్షణ సాయంగా రూ.5 వేలు అందించారు. చికిత్స పొందుతున్న ఆస్పత్రి సిబ్బందితో మాట్లాడి మెరుగైన వైద్యం అందేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో పెద్దింటి రవీంద్ర వర్ధన్, డొంక ఉమాపతి, బడే మాధవరావు, బడే గురుమూర్తి, బడే లోకేష్, బడే తిరుపతి, మైలపల్లి పండ పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి- కొత్తూరు

సంకల్పం కార్యక్రమంలో భాగంగా స్థానిక వెంకటేశ్వర డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఎస్ఐ కె.వెంకటేష్ మంగళవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. డ్రగ్స్, మత్తు పదార్థాలు, గంజాయి వంటివి వాడడం వల్ల కలిగే నష్టాలను తెలియజేశారు. అలాగే వివిధ సామాజిక అంశాలు, నైతిక విలువలు కుటుంబ విలువలపై అవగాహన కల్పించారు. ఉన్నతమైన భవిష్యత్‌కు పునాది వేసుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ జి.కృష్ణారావు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను చేధించడానికి ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

థీమ్-5పై శిక్షణ

ప్రజాశక్తి- కవిటి

కవిటి మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం థీమ్-5పై డ్వాక్రా సంఘాల సభ్యులు, సిఎఫ్‌లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ త్రినాథ్ మాట్లాడుతూ ప్రతి సిఆర్‌పీ వెయ్యి ఇళ్లను సందర్శించి పొడి, తడి చెత్తల వేరు చేసే విధానం గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామాల్లో చెత్తను రోజూ చెత్త బండికి అందించేలా ప్రచారం చేయాలన్నారు. మహిళా సంఘాలు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాలపై ప్రజల్లో చైతన్యం కలిగించాలని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ వరప్రసాద్, ఎఒ శ్రీనివాసరెడ్డి, సిఎఫ్‌లు పాల్గొన్నారు.